రోడ్డు మరమ్మతులు పూర్తిచేయాలి

మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

పూజలు చేస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, ఫిబ్రవరి 14: మహబూబాబాద్ పట్టణంలోని బంధం చెరువు వద్ద రోడ్డు మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి సూచించారు. బుధవారం చెరువు పనులను చైర్మన్ పరిశీలించారు. అనంతరం 36వ వార్డులోని నాగేంద్రస్వామి ఆలయంలో లలితా దేవి, శివలింగ నంది మహాగణపతి, సుబ్రహ్మణ్యస్వామి, నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట కమిషనర్ ప్రసన్నారాణి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్, వార్డు కౌన్సిలర్ నీరజారెడ్డి, బీ మధుసూదన్‌రావు, శరత్, నాగార్జున, నాగేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకుడు జలేంద్రాచార్యులు ఉన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి సూర్యనారాయణ

'ఆయిల్‌పామ్'తో అధిక లాభాలు

తొర్రూరు, ఫిబ్రవరి 14: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి సూర్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని కంతాయపాలెంలో ఎంపీపీ తూర్పాటి చిన్నఅంజయ్య ఆయిల్‌పామ్ తోటలో 138 మంది రైతులు, 1010 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ పంట ఆవశ్యకత, సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై, మార్కెటింగ్, రవాణా విషయంలో రైతులు ఆచరించాల్సిన విధానాలపై వివరించారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ పంట సాగుకు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఎంపీపీ అంజయ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం తన తోట కోత దశలో ఉన్నదని, ఇప్పటి వరకు 9 టన్నుల వరకు మార్కెట్ చేశానని, ఆశాజనకంగా ఉందన్నారు. రైతులు ఈ పంట వైపు మొగ్గు చూపాలని కోరారు. ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులంతా ఒక అసోసియేషన్‌గా ఏర్పడి ఫ్యాక్టరీ, ఇతర అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ ఎం శ్రీనివాస్ కోరారు. బిందు సేద్యం, మొదటి రెండేళ్లు లేదా తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యానశాఖ అధికారి రాకేశ్ వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ జోనల్ మేనేజర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ డ్రిప్ నిర్వహణ ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఆయిల్‌ఫెడ్ మండల ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్‌కుమార్, అవినాశ్, బిందు సేద్యం ప్రతినిధులు ప్రసాద్‌బాబు, అర్సీ కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా రామయ్య ప్రాణప్రతిష్ఠ

ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న నిర్వాహకులు

బయ్యారం, ఫిబ్రవరి 14: మండలంలోని సత్యనారాయణ పురం గ్రామంలో కొత్తగా నిర్మించిన కోదండ రామాలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈనెల 11న అంకురార్పణతో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభమవగా గోపూజ, అగ్ని ప్రణప్రతిష్ఠ తదితర పూజలు చేశారు. బుధవారం విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా పూజా కార్యక్రమాలను భద్రాచలం దేవస్థానం వేద పండితులు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి రామయ్యను దర్శించుకున్నారు. సుమారు రూ.కోటి వ్యయంతో ఆలయం నిర్మించగా గ్రామ దాతలు, ఎన్ ఆర్ఐలు, ఎండోమెంట్ సహకారంతో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు నెర్రూ, తిలక్, అశోక్, పిచ్చయ్య చౌదరి, ప్రవీణ్ పాలొన్నారు.

10 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

డోర్నకల్, ఫిబ్రవరి 14: అక్రమంగా నిల్వ చేసిన నల్లబెల్లాన్ని డోర్నకల్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్సై సంతోషిరావు కథనం ప్రకారం.. అందనాలపాడు గ్రామ శివారులో సీత్లాతండా చెరువు గట్టు పక్కన బానోత్ ప్రేమ్‌కుమార్ అనే వ్యక్తి నల్లబెల్లం నిల్వ చేసినట్లు దించిన సమాచారంతో తనిఖీలు చేసి 10 క్వింటాళ్ల నల్లబెల్లం (20 బస్తాలు)ను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి ప్రేమ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సంప్రదాయాలను కాపాడుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- సంత్‌సేవాలాల్ మహరాజ్‌కు గిరిజనులతో కలిసి ప్రత్యేక పూజలు

మహబూబాబాద్ రూరల్ : పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, బంజారా నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 14 : గిరిజనులు ఐక్యంగా ఉండి తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అనంతారంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్-సీతామహాలక్ష్మి దంపతులు, బంజారాలతో కలిసి భోగ్‌బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంత్‌సేవాలాల్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ ప్రభుత్వం దేవాలయలను అన్ని హంగులతో అభివృద్ధి చేసిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే సేవాలాల్ జయంతికి నిధులు కేటాయించిందన్నారు. గిరిజనుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమని, ప్రతి గిరిజన బిడ్డా ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. గురువారం జిల్లాలోని అన్ని తండాల్లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. బంజారా నాయకులు లునావత్ అశోక్‌నాయక్, భీమా నాయక్, బాలు నాయక్, రాజు, కిషన్, రెడ్యా, మల్సూర్, మండలాల పూజారులు పాల్గొన్నారు.

సంత్‌సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

మహబూబాబాద్: బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. హిందూ ధర్మం గొప్పతనం తెలియజేయడానికి జన్మించిన మహా నుభావుడిగా సంత్ సేవాలాల్‌ను బంజారాలు కొలుస్తారని, ప్రతి ఏడాది ఫిబ్రవరి 15, 2024న రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించిందన్నారు. బంజారాలు జంతుబలి ఇవ్వకుండా భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తారన్నారు. జిల్లా కేంద్రంలో 2009 లో పట్టణ శివారు అనంతారం సమీపంలో సంత్‌సేవాలాల్ గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టానని, కులమతాలకు అతీతంగా వేడుకలను జరిపేందుకు ప్రతి ఒక్కరూ రావాలన్నారు. గురువారం ఉదయం 9గంటలకు తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : ఎమ్మెల్యే మురళీనాయక్

అనంతాద్రి దేవాలయ సమీపంలోని సంత్‌సేవాలాల్ ఆలయంలో జయంతి సందర్భంగా నిర్వహించనున్న ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 9:30కు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని, నియోజకవర్గ ప్రజలందరూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు. పార్టీ జిల్లా, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, గ్రామాల అధ్యక్షులు రావాలన్నారు.

ఘనంగా మండెమెలిగే పండుగ

- చింతలగట్టులో సంప్రదాయ పద్ధతిలో క్రతువు
- సమ్మక్క-సారలమ్మ జాతరకు అంకురార్పణ
- మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

అమ్మవార్లకు ఒడిబియ్యం పోసేందుకు సిద్ధమవుతున్న పూజారులు, వడ్డెలు, భక్తులు

గూడూరు, ఫిబ్రవరి 14: భక్తుల కోరికలు తీర్చే గిరిజన దేవతల చింతలగట్టు సమక్క-సారలమ్మ జాతరకు అంకురార్పణ జరిగింది. బుధవారం గిరిజనుల సంప్రదాయ పద్ధతిలో మండెమెలిగే క్రతువు నిర్వహించారు. దీంతో భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. మొదటి ఈ క్రతువును గిరిజన సంస్కృతీ సంప్రదాయాలతో పూజారులు నిర్వహించారు. అమ్మవార్లు గద్దెకు వచ్చే వారం రోజుల ముందు జాతరలోని గద్దెల వద్ద మండెమెలిగే పండుగ జరిపారు. దీనిలో భాగంగా పూజారులు, వడ్డెలు గద్దెలను పవిత్ర జలాలతో శుద్ధి చేసి, అడవిలో లభించే పువ్వులతో అమ్మవారిని అలంకరించారు. తహసీల్దార్ శ్వేత, జడ్పీటీసీ గుగులోత్ సుచిత్ర శివసత్తులు, వడ్డెలు, భక్తులతో కలిసి అమ్మవార్ల గద్దెల ఎదుట ముగ్గులు వేసి, ఒడిబియ్యం కలిపారు. విడిదిగృహం నుంచి తీసుకొచ్చిన అడవి దుంపలను నైవేద్యంగా అమ్మవారికి సమర్పించి, గద్దెల చుట్టూ పొలి చల్లారు. పూజారులు అమ్మవార్లకు ఒడిబియ్యం అందించి, పూజలు చేశారు. ఈ జాతరలో భాగంగా 21న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, నాగులమ్మ, 22న సమ్మక్క గద్దెలను చేరుకుంటారని, 23న భక్తులు మొక్కులు చెల్లించుకోవాలని, 24న తల్లుల వనప్రవేశం ఉంటుందని జాతర నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు, ప్రధాన పూజారి దారం సిద్దూ, జాతర కమిటీ అధ్యక్షుడు పెనుక నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఈసం సహదేవులు, పూజారుల సంఘం ప్రధాన కార్యదర్శి కారం లక్ష్మ య్య, బాధ్యులు వాసం భద్రయ్య, తాటి సుధాకర్, సన్న వీరస్వామి, పూనెం జనార్దన్, దారం సురేశ్, పోతయ్య, వజ్జయ్య, సాంబరాజు, వీరభద్రం, అశోక్, భద్రమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

జాతరకు అంకురార్పణ : దారం సిద్దూ

చింతలగట్టు సమ్మక్క- సారలమ్మ జాతరకు బుధవారం అంకురార్పణ చేశారు. ఈ జాతరకు ప్రతి సంవత్సరం వలే ఈ ఏడాది కూడా 5లక్షల మంది హాజరవుతారని భావిస్తున్నామని తెలిపారు. భక్తులు ప్లాస్టిక్ వినియోగించొద్దని, పర్యావరణాన్ని కాపాడుతూ అమ్మవార్లను దర్శించుకోవాలని కోరారు. ప్రభుత్వం భక్తులకు కనీస సౌకర్యాలైన విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

గబ్బిలాల మడుగు జాతరలో..

మండలంలోని ఏపూరు- బొల్లెపల్లి మధ్య ఉన్న గబ్బిలాల మడుగు సమ్మక్క- సారలమ్మ జాతరలో అమ్మవార్ల గద్దెల ప్రాంగణం వద్ద మండెమెలిగే కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన పూజారి కొట్టెం కృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు అర్రెం వీరస్వామి తెలిపారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

సోమ్లా(ఫైల్)

డోర్నకల్, ఫిబ్రవరి 14: విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని రాముతండా గ్రామ పంచాయతీ లకావత్ తండాలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. లకావత్ తండాకు చెందిన రైతు, మాజీ ఉపసర్పంచ్ లకావత్ సోమ్లా (55) వ్యవసాయ క్షేత్రానికి వెళ్తుండగా పక్కనే ఉన్న ఓ రైతు విద్యుత్ స్తంభం నుంచి మోటరు వచ్చే త్రీ ఫేస్ సర్వీసు వైరు కాలుకు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. సోమ్లా మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

28 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నెల్లికుదురు, ఫిబ్రవరి 14: అక్రమంగా తరలిస్తున్న 28 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కే క్రాంతికిరణ్ కథనం ప్రకారం.. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన గుండెవేని బాలయ్య 70 బస్తాల్లో రూ.80వేల విలువ చేసే 28 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని లియోల్యాండ్ వాహనంలో కేసముద్రం నుంచి బుధవారం సిద్దిపేటకు తరలిస్తున్నాడు. ఈ క్రమంలో నెల్లికుదురు క్రాస్ రోడ్డు వద్ద పోలీసుల నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో పట్టుబడింది. వాహనాన్ని స్వాధీనం చేసుకొని బాలయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

నెల్లికుదురు: ఎంపీడీవో బాలరాజును సన్మానిస్తున్న ఎంపీపీ మాధవి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: బదిలీపై వచ్చిన పలువురు ఎంపీడీవోలు జిల్లాలోని మండల కేంద్రాల్లోని కార్యాలయాల్లో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కురవి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కోట వీరబాబు, డోర్నకల్ ఎంపీడీవోగా శ్రీనివాసరావు, నర్సింహులపేట ఎంపీడీవోగా ధరావత్ శ్రీను, చిన్నగూడూరు ఎంపీడీవోగా రామారావు, గంగారం ఎంపీడీవోగా అప్పారావు, దంతాలపల్లి ఎంపీడీవోగా ఎన్ వివేక్‌రామ్, పెద్దవంగర ఎంపీడీవోగా వేణుమాధవ్, నెల్లికుదురు ఎంపీడీవోగా బాలరాజు, కొత్తగూడ ఎంపీడీవోగా ర వీంద్రప్రసాద్, బయ్యారం ఎంపీడీవోగా శ్రీనివాసరావు, కేసముద్రం ఎంపీడీవోగా సుభాషిణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయ సిబ్బంది, అధికారులు వారికి పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు.

50 క్వింటాళ్ల బెల్లం, 2 క్వింటాళ్ల పటిక సీజ్

పట్టుకున్న బెల్లం, పటిక డీసీఎంతో ఎస్సై సతీశ్

నర్సింహులపేట, ఫిబ్రవరి 14: అక్రమంగా తరలిస్తున్న 50 క్వింటాళ్ల నల్లబెల్లం, 2 క్వింటాళ్ల పటికను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గండ్రాతి సతీశ్ బుధవారం తెలిపారు. మండలంలోని రామన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, డీసీఎం వాహనం తిప్పుకొని వెళ్లే ప్రయత్నం చేస్తున్న క్రమంలో అనుమానంతో తనిఖీ చేశారు. అందులో 100 బస్తాల (50 క్వింటాళ్లు) నల్లబెల్లం, 2 క్వింటాళ్ల పటిక ఉన్నట్లు గుర్తించి విచారించగా ఆంధ్రప్రదేశ్ చిత్తూ రు నుంచి తరలిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని గోల్‌బోడ్కతండాకు చెందిన లూనావత్ కోటేశ్‌తో పాటు రూ ప్లాతండా జీపీ పరిధిలోని మధుతుండాకు చెందిన భుక్యా చంద్రు, డీసీఎం డ్రైవర్ కడారి యాదగిరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బెల్లం, పటిక విలువ సుమారు రూ.5.20లక్షల వరకు ఉంటుందని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

- ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్
- హెల్మెట్ ధరించిన వారికి చాక్లెట్లు.. ధరించని వారికి ఫ్లవర్స్ అందజేత

కురవి: ర్యాలీ తీస్తున్న పోలీసులు, విద్యార్థులు

మహబూబాబాద్, ఫిబ్రవరి 14: రోడ్డు ప్రమాదాలను నివారించే బాధ్యత మనందరిపై ఉన్నదని ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా చివరి రోజు బుధవారం వాహనదారులకు రోడ్డు భద్రత నిబంధనలను వివరించారు. హెల్మెట్ ధరించిన వారికి పోలీస్ అధికారులు చాక్లెట్లు, దరించని వారికి పూలు అందించి రోడ్డు ప్రమాదాలు, పాటించాల్సిన జాగ్రత్తలపై వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి తమ విలువైన ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పోలీస్‌లు, సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారన్నారు. ఈ సందర్భంగా వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపొద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు.

కురవిలో..

కురవి: రోడ్డు ప్రమాదాలను నివారించే బాధ్యత మనందరిపై ఉన్నదని కురవి ఎస్సై గోపి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీసులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ ఉపేందర్‌రావు అన్నారు. డోర్నకల్ రైల్వే స్టేషన్ నుంచి గాంధీ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, మద్యం మత్తులో నడుపొద్దన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ ధరించినవారికి గులాబీలు అందజేసి, అభినందించారు. ఏఎస్సై నాగేశ్వరరావు, కానిస్టేబుల్స్ సైదులు, వెంకటనారాయణ, పాషా, శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు శ్రీను, సుమీర్‌చంద్ జైన్ పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం: అతివేగం ప్రమాదకరమని ఎస్సై వంశీధర్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో వాహనదారులకు సలహాలు, సూచనలు చేశారు. మద్యం తాగి వాహనం నడుపొద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

కొత్తగూడలో..

కొత్తగూడ: రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో పోలీసులు బుధవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు స్వీట్లు, పుష్పాలు అందించి రోడ్డు భద్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం హెల్మెట్, సీట్ బెల్టు ప్రాముఖ్యతను వివరించారు.

బయ్యారంలో..

బయ్యారం: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సైలు ఉపేందర్, శ్రీనివాస్ అన్నారు. హెల్మెట్ దరించాలని, సరైన పత్రాలు ఉండాలన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై కే క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం కేజీబీవీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించిన వారికి చాక్లెట్స్ పంపిణీ చేశారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఏఎస్సై వెంకన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కురవి, ఫిబ్రవరి 14: క్రీడలతోనే శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎస్సై గోపి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో క్రికెట్ కింగ్స్ సీజన్-1 జిల్లా స్థాయి పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు సుధాకర్, క్రీడల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బండారి మహేశ్, గుగులోత్ నవీన్, మహేశ్, జంపాల రాము, కార్తీక్, దినేశ్, వీరేందర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చిన్న చంద్రన్న

రైతాంగంపై దాడి సిగ్గుచేటు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 14: ఢిల్లీలో రైతాంగంపై మోదీ సర్కార్ అనుసరిస్తున్న అనాగరిక చర్య సిగ్గు చేటని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతులపై ప్రవర్తిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ, నిరు పేదలను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్త పల్లి రవి, ప్రభాకర్, జగ్గన్న, సూర్యం, సత్యం, పైండ్ల యాకయ్య, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద ఘటనపై కేసు నమోదు

నెల్లికుదురు, ఫిబ్రవరి 14: రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందగా, ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే క్రాంతి కిరణ్ తెలిపారు. ఖమ్మం జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన వెన్ను వేణు ఈనెల 13న రాత్రి తొర్రూరు నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం చన్నుపల్లి గ్రామానికి చెందిన కర్ర శ్రీను(45) హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వెళ్లేందుకు తొ ర్రూరులో బస్సు దిగాడు. అప్పటికే రాత్రి కావడంతో నెల్లికుదు రు మండలం రావిరాల గ్రామంలోని తన అత్తగారింటికి వెళ్లేందుకు వెన్ను వేణు ఆటో ఎక్కాడు. అందులో అప్పటికే ఐదుగురు ఉన్నారు. నెల్లికుదురు క్రాస్ రోడ్డు వద్ద ఆటో, తొర్రూరు వైపు వెళ్తున్న నర్సింహులగూడానికి చెందిన జంపాల శ్రీకాంత్ బోలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. మహబూబాబాద్‌లోని దవాఖానకు వెళ్లగానే మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా రవీందర్

మహబూబాబాద్, ఫిబ్రవరి 14: మహబూబాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఎన్ రవీందర్ నియామకమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా బదిలీల్లో భాగంగా మంగళవారం రాత్రి తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన ప్రసన్నారాణి సిద్దిపేటకు బదిలీ అయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న రవీందర్ మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ప్రమోషన్‌పై వచ్చారు.

తొర్రూరు మున్సిపల్ కమిషనర్‌గా శాంతికుమార్